క॥ కేవల లక్షణయయ్యును
నావెలఁదుక సర్వలక్షణాలంకార
శ్రీవెలయ సలక్షణయనఁ
గావృద్ధింజెందె శీతకరరేఖ యనఁగ. ౧౧

క॥ అలరులకు సౌరభమువలె
నెలకు శరత్సమయమువలె నీరదతతికిం
దొలకరి మెఱుపుంబలె న
న్నెలఁతకు జవ్వనంపునిగ్గులు దోఁచెన్ ౧౨

సీ॥ ముసిముసినగవుల పసపసందుగఁదూఁగె మొలకచూపుల సౌరుతళుకు
కుఁజిలికె, నడలందుఁ గనుపింత జనియె నూల్కొనసాఁగె నెదవిస్తరించి
పయ్యెదనుడాఁగె, నడుము నానాఁటికి నాఁదారుగాఁదోఁచెఁ దొడల
యందునఁ బుష్టిదొలకరించె, మాటలవేల్పొక్క వైఖరిఁ గనవయ్యెఁ
జాతురిపల్కుల నూఁతగొనియె;

తే॥గీ॥ నంతకంతకు లావణ్యమతిశయించె
పింతపింత పనులయందు వేడ్కదొడరె
నంతిపురి నునుననుమించుటభ్యాసమయ్యెఁ
గంతునకుఁ గాఁపురంబయ్యె నింతిమేను. ౧౩

తే॥గీ॥ జాఱుముడివైవఁగట్టిపైఁ బచారుసేయు
జడఘటించిన మడమలఁ దొడరియాడుఁ
గొప్పవెట్టినఁ దిలకన్న గొప్పగాంచుఁ
జొల్లెమిడుటొప్పదే యట్టిసుదతికురుల. ౧౪

మ॥ పరవేషమ్ములుగట్టి పూఁగశకలప్రాయమ్ములై యంత బం
గరుగోలీలనతిక్రమించి లికుచాకారమ్ములై హిమ్మటన్
సరసీజమ్ములమీఱి గట్టివడి విన్నాణంపుఁ బల్కుప్పలై
పరిమాణింపనశక్యమై యొసఁగె నప్పద్మాక్షివక్షోజముల్. ౧౫

ఉ॥ ఎంతటిసోయగంబొ? మఱియెంతటిచక్కని చాకచక్యమో
యెంతటివింత సంతసమొ? యెంతమనోహరతావిశేషమో
యెంతటిశ్రీవిదో? మఱియు నెంతకునెంతయుఁగాక యున్న న
క్కాంతలు నన్యకాంతలును గంతుని సుంతసమంబునుంతురే. ౩౦

మ॥ మగనుండిట్టిఁగరాదు కోయిలలతో నాగొడ్డఁగారాదు నె
మ్మదివారింపఁగరాదు కోర్కెలపసల్ మర్దింపఁగారాదు గ
ర్వము నుగ్రింపఁగఁ జేయరాదు తనకామున్ బన్యులౌ వారితో
మొదలే చెప్పఁగరాదు కష్టముకదా! మాఁబోడి నైపుట్టుటల్. ౩౧

క॥ మదనా! సకిది యెంతయు
సహనా? నీవంటివాని కసుగందుఁగాఁదగ్
గదనాగ్భటి తగునా? యా
పదనాటినవారిమీఁద బాహుబలంబా. ౩౨

క॥ పాలయుఁగకలుగల కలుకుల
కలఁక వెలికిఁగొలుపుతలఁపుఁగలిగింపఁగ నీ
కలిగించెను జలజాసనుఁ
డిల వెలియగు జలజముఖుల నేచెదవకటా. ౩౩

క॥ కలసిమెలసి చెలరేఁగెడి
తలుసతులకు వలపుతలఁపులు నైపై
నలయించినఁ గలుగును నీ
కిలఁ జలనము లేనికీర్తి లికనునేరానా. ౩౪

చ॥ భుజములు తీటవట్టినను బోరఁగరాదె? పురాంతకుండ నీ
రజముఖులా? ధనుశ్చ్యుతశరమ్ముల దాడికిఁ దాళువారు నీ
విజయమెఱుంగమె? యముఁడును విష్ణుఁడు నుద్రుఁడును నీకు దాసులౌ
ర! జగములెల్లఁ గెల్చి యొకరాముఁ బెఱుంగఁగునా? ప్రతాపముల్. ౩౫

శా॥ రాజీవంబయటంచు వైచెదవు తద్రాజీవముల్ జీవమా
రాజంగేంద్రయుటంచు జీవమును క్రూరంబై వెలింజేయునో
రాజీవాస్త్ర! భవద్వినోదములు మార్గాలంపునయ్యాటలై
రాజీవాక్షుల నేచుచున్నవిది ధర్మంబౌనె? నీబోటికిన్. ౩౬

వ॥ అని చంద్రునుద్దేశించి.

తే॥గీ॥ తండ్రి జీవనదాత నీధామమెన్న
జీవనదమార్గమాకృతిని జీవ
నస్వరూపమ్ము నీకు ననాథజీవ
నాపహరణంబు యుక్తమా? శశాంక. ౩౭

తే॥గీ॥ పంకజములకు నీకును బద్ధవైర
మట్టి పంకజనాయకు ననుసరించి
చేసచూపెద వౌర! రాజీవవైరి
పరమశత్రులుగలసినఁ బ్రమాదకరమొ. ౩౮

చ॥ సహజకళంకమంది గురుసామజయానను గూడి యామినీ
విహరణశీలివై ద్విజవిభుండవు లోపకయున్న యట్టి నీ
యహమిక కంగనామణులు నాననుకి లెక్కయె? యింతయేల? నీ
యిహముపరమ్మునుంగనని యొద్దులనేమన నేమిలాభమా. ౩౯

చ॥ ఎదుటికి వచ్చి పుష్పములు నింపు జనింపఁగఁ జల్లినట్టి య
ష్మనను మహోగ్రకోపమున మాపియఘోరవైరి యొప్పునే
గనలికి నెత్తికెక్కినను గాదనఁ డుగ్రహమూనఁ ద్రొక్కెడు
మదినొకలింగధారివని మాటికి దానభిమానమూనెనో. ౪౦

క॥ అని చంద్రునిం బలుమరు
గినిసి పలికి చెన్నులుచిం మొకరమ్ముల మిం
చినగతిఁ గేరెడు పికములఁ
గను లెఱ్ఱఁగఁ జేసి యనిలుఁగని యిట్లనియెన్. ౪౧

క॥ చలమానవేల? మలయా
చలమారుతమా! ప్రేమోగ చలమానినులన్
బలమారఁ జేయుటిది యొక
బల్మా? కలవాట తెల్పు పథికుల ఫలమా. ౪౨

తే॥గీ॥ తమ్మిపూదేనె(గ్రోలి చిత్తమ్మునకు ము
దమ్మునుందిమ్మునుం(గమ్ము తుమ్మెదలర
నమ్ములకు నిమ్మయిన తటాకమ్ముపొంత
వింతయగుచంద్రకాంత శిలాంతరమున ౨౭

శా॥ కాలక్షేపముకోసమై సొగసుతో శంపారిసంసారపుల్
హేలల్ వారుచు లక్షణాంగనకు నెంతేమోహముం గూర్చుచున్
వేళాకోళములాడుచున్ నృపసుతన్ వేమారునూరించుచున్
హాళిన్ దేల్చుచు(గూర్చుచుండిరి వయస్యల్ కీరవంబుపూనుచున్. ౨౮

ఉ॥ అంతట నేగుదెంచె రయమారగ(గీరము దూరమాపతి
శ్రాంతి నొకింతయున్ గణనసల్పక, పశ్చిమదాని సంబర
ప్రాంతమునందు(జూచి ముదమందుచు (శీఘ్రకనందనోద్గమ్ము మా
వంతలడంగె మాకు( బదివందలయోజ్ఞని రండటంచు జెల్కెన్. ౨౯

క॥ అనునంతట నక్కీరము
వనజేక్షణ కేలవ్రాలి వగరుచుచున్ గృ
ష్ణునిజూచితిఁజెప్పితి వ
చ్చునతండు స్వయంవరమ్ము చూచెడి వేడ్కన్. ౩౦

వ॥ అనిసంక్షేపమ్ముగా ఫలితార్థమ్ము చెప్పిన నచ్చిలుకలకొలికి యచ్చిలుకం
గని మెల్లననిముగుచు నిట్లనియె. ౩౧

ఉ॥ ఏమనెశౌరి? నీవుమఱియేగతినేగితి? వేడనుండెనా
రామునిసోదరుం, డెటువిరామముగల్గ పదాబ్జువేలగో
పీమణులన్ భరించునల వేణుపనొందికిఁ బూసగ్రుచ్చిన
ట్లేమియుసర్వముం దెల్పుమీ శుకరాజకులావతంసమా. ౩౨

ఉ॥ రమ్మనిగారవించెనొ కరమ్మునసీవయి పోయిప్రాలితో
కమ్మలిఖించి యిచ్చెనొ? ముఖాముఖిమాటలు సెప్పివంపెనో
నమ్మెనొ? నమ్మలేదో? మఱినావలపంతయు మూలముట్టుగా
నమ్మధుసూదనుండు నిజమంచుఁదలంచెనొ? కూర్మినించెనే. ౩౩

ఉ॥ నేఱుపెఱుంగ నట్టినను నీవకదా? కడుఁ బెద్దఁ జేసి యా
యా రతిరీతులందలి యొయ్యారములన్ గడిదేర్చి యెంతయున్
బారగుఁ జేసి మేలితివి పద్మదళాక్షిరో? నిన్నుఁ బాయఁగా
నేఱుచుబల్ కృతఘ్నుఁడను నేరము లెన్నకు మిట్టినావయిన్. ౮౨

సీ॥ నాఁడుగా నిరుపమానందంపుటందంపుఁ జంకంపుఁబొందికల్ పొందఁ
వడుట, నాఁడుగా మిగులవిన్నాణంపు నాణెంపురాణంది రాణించు
రస మెసఁగుట, నాఁడుగా యమునాకనత్తటినిర్యత్తటాత్యుత్కట
స్ఫుట కేళి లాఁటపు గనుట, నాఁడుగా రుచిరబృందావనాసేవనాధా
వనాభావనాధాటి గనుట;

తే॥గీ॥ నాఁడుగా ఘనవేణుగానములసొగసు
నాఁడుగా క్రీడ గావించుప్రోడతనము
నాఁడుగా వేడ్కఁగాఁ బాడి ననుఁ దనుపుట
నాఁడు గలచిన్నె లన్నియు నేఁడు గలవె. ౮౩

చ॥ అనిపలుమారు నెమ్మనమునందుఁ దలంచునకాని లక్షణా
వనజముఖీలలామ విషయం గమకింపఁగ లేఁడు శౌరి, యే
మనఁదగుఁ? బల్వెలందులకు నాసలు చేసెడివారిచిత్తవ
ర్తన, తరణిద్వయాశ్రితపదద్వయిచందము గాక యుండునే. ౮౪

తే॥గీ॥ ఇటులుమదిరెండు దెఱఁగులై యొఱగట్టు
చుండినను లక్షణ యొఱుంగకుండఁ గృష్ణుఁ
డనయమును వింతవింతలఁ దనుపుచుండె
నెంతప్రోడయుఁ గాకున్న నిందఱేల. ౮౫

క॥ పయునంబని కృష్ణుండ
మ్మెయి మామ కెఱుంగఁజేయ పొలఁతుల్ బనుపన్
దయ వెన్కఁదీయ నృపుఁ డెం
తయు నాలస్యంబు చేసె ధర్మము కాదే. ౮౬

## శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులు రచించిన తెలుగు పుస్తకములు.

| | | | |
|---|---|---|---|
| 1 | శ్రవణానందము. | ఈ 4 ను ఒకటి కొకటి తీసిపోని శృంగార గ్రంథములు. | 0—10—0 |
| 2 | లక్షణాపరిణయము. | | 0—6—0 |
| 3 | రసికానందము. | | 0—1—6 |
| 4 | శుకరంభాసంవాదము. | | 0—3—0 |
| 5 | పాండవవిజయము. | ఈ 5 ను మిక్కిలి రక్తిని నాటకములు. | 0—10—0 |
| 6 | పాండవాశ్వమేధము. | | 0—12—0 |
| 7 | [illegible]రామాయణము. | | 1—0—0 |
| 8 | [illegible]పట్టాభిషేకము. | | 0—6—0 |
| 9 | మృచ్ఛకటిక. | | 0—12—0 |
| 10 | బుద్ధచరిత్ర. (1908 సం స్కూలుఫైనలు పఠనీయము.) | | 0—10—0 |
| 11 | శ్రీనివాసవిలాసము. (ఆత్మకూరు రాజాగారి కంకితము.) | | 1—0—0 |
| 12 | పల్లెటూళ్లపట్టుదలలు. (చక్కని ప్రహసనము.) | | 0—4—0 |
| 13 | అపూర్వకవితావివేచనము. (సన్న్యాసులపిల్లల పాఠ్యసహితము) | | 0—4—0 |
| 14 | అష్టకములు. (సంస్కృతము కడుసులభమైనది) | | 0—4—0 |
| 15 | విక్రమాంకదేవచరిత్ర. | ఈ 2 వచనములు కవితీరువలెను. | 0—8—0 |
| 16 | చంద్రప్రభచరిత్ర. | | 0—8—0 |
| 17 | కామేశ్వరీశతకము. (సస్వరసయుక్తము) | | 0—2—0 |
| 18 | శనిగ్రహము. (ప్రసిద్ధికెక్కినది) | | 0—1—0 |
| 19 | వానమామలశతావధానము | | 0—3—0 |
| 20 | నానారాజసందర్శనము. (రాజులరికార్డు) | | 1—0—0 |
| 21 | శతావధానసారము. | | 0—12—0 |
| 22 | పాండవప్రవాసము. | | 0—12—0 |

### అచ్చుపడుచున్న పుస్తకములు.

1 సుకన్య- (నాటకము)

2 పండితరాయచరిత్రము. (నాటకము)

3 పాణిగృహీతి. (శ్రవణానందమువంటిది)

4 దేవీభాగవతము, మొదలైనవి.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, శతావధాని, శ్రీభైరవప్రస్సు, బందరు.